నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
26 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# గణతంత్ర దినోత్సవాన్ని గౌరవిద్దాం

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## నేడే రిపబ్లిక్ డే


- దేశ ప్రతిష్ట పెంచిన రాజ్యాంగం
- బ్రిటిష్ సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి
- కొత్త పుంతలు తొక్కిన జాతీ యోద్యమం
- దేశ మునుగడకు రైతులే వెన్నెముక

స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్నిసంపూర్ణ గణతంత్రదేశంగాప్రకటించారు. వ్యాపారం కోసం దేశానికివచ్చిన ఆంగ్లేయులు.. నాటి పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకున్నారు. దేశంలోని అనైక్యతను ఆసరగా చేసుకునిక్రమంగా పట్టు సాధించారు. రాజ్యాలు, సంస్థాలుగా ఉన్న భారతావనిని.. విభజించు పాలించు అనే విధానాన్ని అవలంభించిన బ్రిటిషర్లు.. అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలు పాటు ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన మాన ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనేఆయుధంతో భారతీయులనుఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు.

అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించు కుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి.

అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు.

లాహెూర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం భ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది.నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగాపరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు పిలుపు కూడా మిగతా 3వ పేజీలో








# ఓటు హక్కు ఎంతో పవిత్రమైంది

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి
- జాతీయ ఓటర్ల దినోత్సవ సభలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై వి ఎస్ బి జి పార్థసారథి
- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం జనవరి 25 వ తేదిన దేశ వ్యాప్తంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. నాగలక్ష్మీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి.పార్ధ సారధి , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , డిఆర్ఓ షేక్. ఖాజవలి , ఆర్డిఓ శ్రీనివాస రావు , నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేశు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ 1950 జనవరి 25 న ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పడి ఇప్పటికీ 75 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. 2011 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25 వ తేది ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పడిన తేదీని ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మిగతా 3వ పేజీలో

# పెమ్మసాని నేతృత్వాన టిడిపిలో చేరికలు

- టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్లు
- టిడిపి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరపాలక సంస్థ వైసీపీ పాలకవర్గంపై ప్రజలకే కాదు, ఆ పార్టీ నాయకులకు నమ్మకం సన్నగిల్లింది. నాయకత్వ లేమితో సతమతమవుతున్న ఆ పార్టీని కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా వీడిపోతున్నారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వాన 40, 31వ డివిజన్ల కార్పొరేటర్లు అయిన వై. సాంబిరెడ్డి, అందుగుల సంతోష్‌లు శనివారం టిడిపి కండువా కప్పుకున్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎంపీ కార్యాలయంలో గుంటూరు మిగతా 3వ పేజీలో



# నేడు తెనాలిలో మెగా జాబ్ మేళా



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో ఆదివారం నిర్వహించే మెగా జాబ్ మేళాను తెనాలి,వేమూరు నియోజకవర్గాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నేతలు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం ఆ పార్టీ నేతలు మెగా జాబ్ మేళా వివరాలను వెల్లడించారు. మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ అమరరాజ గ్రూప్ సౌజన్యంతో పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ కాలేజీ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, గల్లా జయదేవ్ లు పేదప్రజల పక్షపాతులని వారి నేతృత్వంలో ఎక్కడా లేని విధంగా తెనాలి, వేమూరు నియోజకవర్గాల యువతకు ఈ అవకాశం కల్పించడం ముదావహమని అన్నారు. పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ వారికి రెండు సంవత్సరాలు ట్రైనింగ్ అందిస్తూ రూ. 12 వేల జీతం, భోజన వసతి, సదుపాయం కల్పిస్తామన్నారు. ఇంటర్ విద్యార్హత కలిగిన వారికి 18 నెలలు శిక్షణ కాలంలో రూ. 12,600 వరకు జీతం మరియు భోజన, వసతి కల్పిస్తారని చెప్పారు. ఐటీఐ, పాలిటెక్నిక్ చేసి అప్రెంటిస్ చేసిన వారిని నేరుగా ఉద్యోగం లోకి తీసుకుని సుమారు రూ.20 వేల జీతంతో ఉద్యోగం కల్పిస్తారని చెప్పారు. తెనాలి వేమూరు నియోజకవర్గాల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు, ఖుద్దుస్, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్, ఫణిదపు దుర్గ, పాలడుగు ప్రణీత్, చల్లగాలి శంకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## 211 సువాసినలచే కుంకుమార్చన



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక నెహ్రూరోడ్డు లోని రుక్మిణి సత్యభామసమేత గోవర్ధనస్వామి, వీర ప్రతాపఆంజనేయస్వామి దేవస్థానమలో శనివారం 211 సువాసినలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు రఘు, మాధవ, కేశవ లచే నిర్వహించిన ఈ 211 మంది సువాసినలచే స్వయముగా వారిచేత అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ హరినామ సంకీర్తన బృందం గురువు పెరవలి వంశీకృష్ణ నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం కార్యదర్శి ఈ అమ్మదు నిర్వహణలో కుంకుమార్చనల లోకకల్యాణార్థం మనసులో ఉన్న కోర్కెలు నెరవేరుతాయని, ఆధ్యాత్మిక చింతన ప్రతి మనిషిలో నిమిడీ కృతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందె బాలచంద్రమౌళి, మాదాల సాయిహనుమంతరావు, నందికంటి రామాంజనేయులు సంకీర్తన బృందం మాదాల నాగ అర్చన అందెరాజేశ్వరి, తన్మయి,తూనుగుంట్ల దుర్గా మల్లేశ్వరి, కొప్పురపు అనిత మాధవి, దంటు శర్వాణి, నందికంటి జయలక్ష్మి, శ్రీపూజిత, కొత్తమాసు పుష్పలత, తన్నీరు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల తాసిల్దార్ ఐ సునీత ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా శివాలయం సెంటర్ వరకు. ర్యాలీ కొనసాగింది. తదుపరి మానవహారం నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవం సుపురస్కరించుకుని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ ,ఆర్ఐ త్రివేణి ,యువపీఆర్డి జవహర్లాల్ నెహ్రూ, ఏఎస్ఓ టీవీ సూర్యనారాయణ ,కార్యాలయం సిబ్బంది చిట్టిబాబు ,కీర్తి ,జయ కాంత్ ,అనిల్ వర్మ, ప్రవీణ్ శివన్నారాయణ ,ఆశ, దుగ్గిరాలపంచాయతీ కార్యదర్శి కె వివేకానంద విద్యార్థులు పాల్గొన్నారు.

## అమిత్ షా అంబేద్కర్ పాదాలకు పాలాభిషేకం చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**యోహాన్ జొన్నలగడ్డ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా పల్నాడు ప్రాంత ప్రజలకు జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు భారత ప్రధానికైనా పల్లె కార్మికుడికైనా ఓటు ద్వారా సమాన హక్కును కల్పించిన వయోజనులకు ఓటు హక్కు ఇచ్చిన ప్రదాత మహాత్మా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఇటీవల కాలంలో పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పాదాలకు పాలాభిషేకం చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని యోహాన్ జోనల్ గడ్డ పల్నాడు జిల్లా భారతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేస్తూ అమిత్ షా క్షమాపణ చెప్పని పక్షాన బీజేపీ పెద్దలు భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ను మంత్రి పదవి నుండి తొలగించాలని కోరుతూ, అమిత్ షా పదవి అహంకారం మాట్లాడే మాటల వలన భవిష్యత్తులో బీజేపీ, కూటమిని ఓడించేందుకు, దేశవ్యాప్తంగా అంబేద్కర్ సిద్ధాంత వారసులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు.

## డ్రైవర్లు ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలి

### మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రామారావు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** వాహనాలు నడుపే సమయంలో డ్రైవర్లు ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.రాఘవరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని నంబూరు గ్రామ శివారులో ఉన్న వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాలు 2025 భాగంగా జిల్లాలోని పలు కళాశాలల బస్సు డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కె.మల్లీశ్వరి, ఏ.సంధ్య, జి. సౌజన్య, టి.రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. రోడ్లకు ఎడమ వైపు మాత్రమే వాహనాలు నిలపాలని తెలిపారు. యాజమాన్యలు డ్రైవర్లకు ప్రతి మూడునెలలకు ఒకసారి వైద్యపరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లపైకి వచ్చే వాహనాలకు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు కలిగిఉండాలని అన్నారు. రోడ్డు భద్రత మనందరి భాధ్యత అని రోడ్డు భద్రత వారోత్సవాలు మనందరి మంచికోరి రవాణా శాఖ నిర్వహిస్తుందని అన్నారు. రవాణా శాఖ అందించే సూచనలు డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరం డ్రైవర్లచే రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో వివిఐటి ట్రాన్స్పోర్ట్ కన్వీనర్ పి.వి. సురేంద్ర మోహన్ కుమార్, ఎల్.విజయ్ కుమార్, విద్యార్థులు, వివిఐటి రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పునీత పౌలు మనో పరివర్తన మహోత్సవాలు



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధి లోని శృంగారపురం లో ఉన్న పునీత పౌలు మనో పరివర్తన మహోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి .ఆర్ సి ఎం చర్చి వద్ద జనవరి పండుగ వేడుకను నిర్వహించారు. గత 115 సంవత్సరాల నుండి గ్రామంలో సునీత పౌలు పరివర్తన మహోత్సవ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సంఘస్తులు. తెలిపారు .పండుగ సందర్భంగా విచారణ గురువు నల్లపాటి శౌరి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అదే విధంగా గీతాలను ఆలపించారు. పండుగతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది .సహాయ విచారణ గురువు కందుల అశోక్ కుమార్ తో పాటు పలువురు ప్రార్థనలు నిర్వహించారు .అనంతరం వృద్ధుల కు పేదలకు. దుప్పట్లు పంపిణీ చేశారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం

- దిశ డాన్ బోస్కో సేవా విభాగం నిర్వాహకులు ఫాదర్ పి.జీవన్
- ఈనెల 28న డాన్ బోస్కో లో జాబ్ మేళా

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా లక్ష్యమని దిశ డాన్ బోస్కో సేవా విభాగం నిర్వాహకులు ఫాదర్ పి జీవన్ అన్నారు. శనివారం మంగళగిరి –తాడేపల్లి కార్పోరేషన్ పరిధి యర్రబాలెం డాన్ బోస్కో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాన్ బోస్కో సంస్థలు ప్రపంచంలోని 133 దేశాలలో విస్తరించి ఉన్నాయని, పేద, అనాథ, నిరుద్యోగ యువతీ, యువకులకు విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా ఈనెల 31వ తేదీన పునీత డాన్ బోస్కో పండుగ ను పురస్కరించుకుని దిశ డాన్ బోస్కో సేవా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన యర్రబాలెం డాన్ బోస్కో ఐసీఎస్ఈ స్కూల్ ఆవరణలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ



జాబ్ మేళాలో వివిధ రంగాల్లో ప్రావీణ్యం సాధించిన పెద్ద పెద్ద కంపెనీలు హీరో, హెట్రో, వరుణ్ మోటార్స్, అపోలో, మెడ్ ప్లస్, నెక్సన్ వంటి 20 కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుండి ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ, డిప్లమో, డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చునని తెలిపారు. విజయవాడ, గుంటూరు,




మంగళగిరి ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున స్థానిక నిరుద్యోగ, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దిశ డాన్ బాస్కో సేవా విభాగం నిర్వాహకులు బి సాగర్ రాజు, డాన్ బోస్కో స్కూల్ నిర్వాహకులు ఫాదర్ జి చిన్నప్ప, ఫాదర్ పీకే జోస్, ఫాదర్ ఎస్ మర్రెడ్డి, ఫాదర్ కెవిన్ జోసెఫ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛత సాధనకు సమిష్టి కృషి అవసరం

**- కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత అనేది మన సంస్కృతి లో ఒక భాగం కావాలని, స్వచ్ఛత సాధనకు సమిష్టి కార్యాచరణ, వ్యూహాలు అవసరమని కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛత పక్వాడ, 2025 ఉత్సవాలలో భాగంగా శనివారం సెంట్రల్ జి.ఎస్.టి అధికారులు గుంటూరు ట్రెక్కింగ్ కింగ్స్, డెకాథ్లాన్ సంస్థలతో కలిసి చారిత్రాత్మక కొండవీడు కోట వద్ద స్వచ్ఛత మరియు ట్రెండింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజలందరూ కలిసికట్టుగా ఒక ఉద్యమంగా చేపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. సమాజం లో విస్తృత స్థాయిలో శుభ్రతా స్ఫూర్తిని రగిలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమం స్వచ్ఛత, పర్యావరణ సంరక్షణ మరియు శారీరక ఆరోగ్యాన్ని అధికారులు, సిబ్బందిలో ప్రోత్సహిం చడం లక్ష్యంగా పెట్టుకుందని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత, సంరక్షణ మరియు స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన సెషన్ జరిగింది. అనంతరం కొండవీడు కోట పరిసరాలను అధికారులందరూ శుభ్రపరిచారు. వంద కిలోలకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర విషమజీరణ పదార్థాలను సేకరించారు. ట్రెక్కింగ్ ప్రోగ్రామ్ సుమారు ఐదు కిలోమీటర్లు దూరాన్ని కవర్ చేసింది. కార్యక్రమంలో స్టాఫ్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనటం పట్ల కమిషనర్ ప్రశంసించారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే ప్రాణం : కె.ఆర్.బి.హెచ్.ఎన్.చక్రవర్తి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు పాలన,పాలకులు ఎలా వుండాలో నిర్ణయించే శక్తి సామర్థ్యాలు ఒక్క ఓటుకు మాత్రమే వున్నాయని రాష్ట్ర ఎన్నికల సంఘ ప్రిన్సిపల్ సెక్రటరి కె.ఆర్.బి.హెచ్.ఎన్.చక్రవర్తి అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలో కె.ఎల్.యూనివర్సిటీ -బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విద్యార్థుల ఆధ్వర్యంలో ఓటుహక్కుపై జరిగిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘ ప్రిన్సిపల్ సెక్రటరి కె.ఆర్.బి.హెచ్.ఎన్.చక్రవర్తి మాట్లాడుతూ అయిదు సంవత్సరాలపాటు పౌరుల భవిష్యత్తుకు దిక్సూచి ఓటు అని, అది ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనం అన్నారు. అలాంటి అతి ముఖ్యమైన ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఓటు అనేది కేవలం మన హక్కు మాత్రమే కాదు.దానిని సక్రమంగా వినియోగించుకోవలసిన బాధ్యత కూడా ఓటర్లందరిపైనా వుందనే సంగతి మరచిపోకూడదని ఓటర్లకు దిశానిర్దేశం చేసారు. యూనివర్సిటీ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విద్యార్థులు తమ సామాజిక బాధ్యతగా ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగాధిపతి డా.బి.శివనాగయ్య మాట్లాడుతూ ఓటు వినియోగంపై ఎలాంటి పరిస్థితులలోను నిరాసక్తత,వ్యతిరేకత పెంచుకోకూడదు.అది మన భవితకు భరోసా. ఓటుకు ఖరీదు కట్టడమంటే మన భవిష్యత్తుకు వెలకట్టడమే.చిన్న,చిన్న ఆకర్షణలకు,ప్రలోభాలకు లొంగడమంటే మన తరువాతి తరాల వారి బంగారు భవిష్యత్తును తాకట్టుపెట్టడమే.కాబట్టి ఓటర్లు అందరూ ఓటు హక్కు ప్రాధాన్యత,వినియోగం విషయాలపై అప్రమత్తతతో వుండి, తరువాతి తరాల వారిని నిరంతరం జాగృతం చేసినప్పుడే ప్రజాస్వామ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని అన్నారు.కె.ఎల్. యూనివర్సిటి బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్థులతో కలిసి ఓటు ప్రాధాన్యతను సూచించే ప్లకార్డులను చేతబట్టి నినాదాలు చేశారు. అత్యధిక సార్లు ఓటుహక్కు వినియోగించుకున్న నూతక్కి గ్రామానికి చెందిన 103 సంవత్సరాల గోగుల శాంతమ్మ, దివ్యాంగుడు బుల్లా, దాసులను ముఖ్య కార్యదర్శి కె.ఆర్.బి.హెచ్.ఎన్.చక్రవర్తిని ఘనంగా సత్కరించారు. మంగళగిరి, ఎన్నికల నమోదు అధికారి లక్ష్మి,మండల తహసిల్దార్ రాఘవేంద్ర రావు, బి.ఏ. విభాగ ఉప అధిపతి డా.కె.అనిల్కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.రాజీవ్ రెడ్డి,డా. మునీష్ కుమార్, విద్యార్థులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో పవిత్రమైంది

(మొదటి పేజీ తరువాయి)

భారత దేశం అత్యంత ప్రజాస్వామిక దేశ మన్నారు. గత 75 సంవత్సరాలుగా ఎన్నికల విధానంలో ఎన్నో మార్పులను ఎన్నికల కమిషన్ తీసుకువచ్చిందని వెల్లడించారు. చేయి ఎత్తి ఎన్నుకునే దగ్గర నుండి బ్యాలెట్ పేపర్ తో ఓటు నుండి ఈవీయం ల ద్వారా ఓటు వేసే వరకు మార్పులు వచ్చాయన్నారు. ఎన్నికల్లో అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు , దివ్యాంగులు , సీనియర్ సిటీజన్లకు , కుల మతాలకు అతీతంగా , లింగ వివక్ష లేకుండా ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు దివ్యాంగులకు , సీనియర్ సిటీజన్లకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరిగిందన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య భారత దేశంలో ఎన్నికలు నిర్వహిస్తున్నప్పుడు అంతర్జాతీయ మీడియా కూడా దృష్టి పెడుతుందన్నారు. డబ్బుకు, ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయడం మన నుండే ప్రారంభమయ్యేట్లు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. ఓటు అనేది ప్రజల చేతిలో ఉన్న ఆయుధమని , రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును జిల్లాలో నమోదు అయిన ప్రతి ఓటరు వినియోగించుకుని ఎన్నికల్లో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని కోరుతున్నానన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి.పార్థ సారధి మాట్లాడుతూ గత సంవత్సరం నేను ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని ఓటింగ్ సందర్భంలో తప్పక తమ ఓటును వేయాలన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం మనకు ఇచ్చిన ఉచిత హక్కుగా భావించకుండా డబ్బు ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతగా ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగపరచుకోవాలన్నారు. భారత పౌరునిగా అది మన బాధ్యత అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేయాలనే ఉద్దేశంతో అనేక విధాల ప్రచార కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డిఓ కె. శ్రీనివాసులు " భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఏటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని " ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లను సత్కరించడం జరిగింది. సభలో భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మిశ్రా ప్రసంగాన్ని ప్రదర్శించడం జరిగింది. క్రొత్తగా ఓటరుగా నమోదు అయిన యువతకు ఎపిక్ కార్డులు అందించారు. జాతీయ ఓటర్ల సందర్భంగా విద్యా సంస్థల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీలు, వ్యాస రచన, డ్రాయింగ్, స్లోగన్స్, క్విజ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఎన్నికల విధుల్లో ప్రతిభకనపరచిన గుంటూరు ఆర్డీఓ కె. శ్రీనివాస రావు , తహశీల్దార్లు వెంకటేశ్వర్లు , నగేష్ లను మెమెంటో మరియు శాలువాలతో సత్కరించారు. విధుల్లో ప్రతిభ చూపిన ఈఆర్ఓ లు , ఏఈఆర్ఓ లు, బియల్ ఓ లను ఈ సందర్భంగా సత్కరించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధులకు మెమెంటోలు అందించి సత్కరించారు. శారదా నికేతన్ విద్యార్థులు , ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రదర్శించిన స్కిట్ లు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడి ఉమాదేవి , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి , మైనారిటీ కార్పొరేషన్ ఈడి ప్రేమ్ కుమారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, విద్యార్థులు , సీనియర్ , యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.చ

## ఎరుకల సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గరిక శ్రీనివాసరావు ఎంపిక



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గా గరిక శ్రీనివాసరావును ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దేవరకొండ శంకర్రావు ఎంపిక చేసినట్లు శనివారం తెలిపారు. అంకితభావంతో పనిచేస్తానని ప్రతి సభ్యుల్ని కలుపుకొని సంఘాన్ని బలోపేతం చేస్తానని ఎంపికైన గరిక శ్రీనివాసరావు తెలిపారు. ఎంపిక చేసిన దేవరకొండ శంకర్రావుకి శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవాన్ని గౌరవిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకిచిరస్థాయికల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారు. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది.. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌ను నియమించారు.రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలనుపరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ,అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాలనుంచిగ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాతభారతపౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలోనడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలనునెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేసి,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్నిరూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణస్వేచ్ఛ,సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం వేళ గణతంత్ర పరేడ్‌కుపోటీగాఅదేరోజున సాగుచట్టాలకువ్యతిరేకంగా భారీఎత్తున రైతుల పరేడ్ నిర్వహించడం గమనార్హం. ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రంలో రైతులు, కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆ రోజు స్వాతంత్ర్యం తెచ్చిందీ రైతులే.. ఈ 74 ఏళ్ల స్వతంత్ర భారతం యొక్క మనుగడను కాపాడుతున్నదీ రైతులే అనిప్రజాస్వామ్యవాదులు అంటున్నారు.ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారతరాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు.వీదేశీపాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## పెమ్మసాని నేతృత్వాన టిడిపిలో చేరికలు

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆ ఇరువురు కార్పొరేటర్లకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మాట్లాడుతూ.రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు చోటు లేదు. అభివృద్ధి, సంక్షేమం 2 కళ్ళులాగా పాలన చేస్తున్నాం. గుంటూరు నగర అభివృద్ధిలో పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో నగరాన్ని అభివృద్ధి చేపడుతున్నాం. ఇవన్నీ చూసి వైసిపి కార్పొరేటర్లు తెలుగుదేశం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు.' అని చెప్పారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ 'గుంటూరు కమిషనర్ ఒంటరివారు కాదు. కమిషనర్ కు మేమందరం అండగా ఉం టాం. మేయర్ చెప్పినట్టు చేయాలి అని హుకుం జారీ చేస్తున్నారని, వైసీపీ నాయకులు చెప్పినట్టు కమిషనర్ వినలేదు అని నిరాధార ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలి కానీ, అభివృద్ధిలో రాజకీయాలచేయడం ఏమిటి!' అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, గింజుపల్లి, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మానం శ్రీనివాస్, దాసరి రమణ, పలకలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బ్రాండ్‌ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత సీఎంకే దక్కుతుంది

### గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్ -2025 పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన యువనేత ఐటి, విద్య మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కలిసి. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి మాట్లాడుతూ యువగళం మ్యానిఫెస్టో ద్వారా హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు బాటలు వేస్తూ పుట్టిన రోజున కూడా కుటుంబసభ్యులతో జరుపుకోకుండా ఎముకలు కొరికే చలిలో రాష్ట్ర ప్రయోజనాలు యువత భవిష్యత్ ముఖ్యమని ముఖ్యమంత్రి కి తోడుగా ఎపి ప్రతినిధిగా సమర్థవంతంగా పారిశ్రామికవేత్తలను ఒప్పించి భరోసా కలిపించి గతంలో పెట్టుబడులు ఎవని అడిగితే కోడి గుడ్డు కథలు చెప్పే నాయకుల వికృత క్రీడతో 5 ఏళ్లలో నాశనమైన ఎపి బ్రాండ్ ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ఐటి, విద్య మానవవనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కె దక్కుతుందని తెలియజేసారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామ పాఠశాలలోని విద్యార్థులు పూలతో, ఆకులతో భారతదేశం యొక్క చిత్ర పటాన్ని ఏర్పరచి ఓట్ ఫర్ బెటర్ ఇండియా అనే నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత తెలిసేలా ప్లకార్డులు ప్రదర్శించారు. తదనంతరం జాతీయ జెండా చేతబట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీగా వెళ్లి గ్రామ సర్పంచికి, పెద్దలకు, తల్లిదండ్రులకు రేపటి గణతంత్ర దినోత్సవ వేడుకకై విద్యార్థులు స్వయంగా తయారుచేసిన ఆహ్వాన పత్రాలను అందిస్తూ ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్, మెడికల్ స్టాఫ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ఏ.సి కళాశాల ఎదురుగా పురోగతిలో వున్న అంబేద్కర్ భవన్ ను శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆర్డీఓ కె. శ్రీనివాస రావు తో కలసి పరిశీలించారు. పూర్తి స్థాయిలో అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఇంకనూ అవసరమయ్యే అంచనా వ్యయంపై ప్రణాళికా సిద్ధం చేయాలని ఏపిఈడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. అనిల్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో రూ.10 కోట్ల నిధులు విడుదలకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. అయితే ప్రతిపాదనలు పంపినప్పటి నుండి ప్రస్తుతానికి అంచనా సుమారుగా రూ.12 కోట్ల నిధులు అవసరం వుంటుందని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన నిధులపై అంచనాతో ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ అంబేద్కర్ భవన్ పరిశీలనా కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ తహశీల్దార్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చెంచు లక్ష్మీ , షెడ్యూల్ కాస్ట్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా ఆలోచించండి - ఉత్తమ ఫలితాలు సాధించండి

- విద్యార్థులకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు
- స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ - 2025 ఉచిత పంపిణీకి శ్రీకారం



**గుంటూరు మేజర్ న్యూస్ :** "తల దించి నన్ను చదువు - నిన్ను తల ఎత్తుకునేలా చేస్తా" అన్న పుస్తకం పిలుపుని సవ్యంగా అర్థం చేసుకుని చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని.. శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ – 2025 పుస్తకం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ నగర్‌లోని మున్సిపల్ పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన హాజరై స్వయంగా విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్లు భవిష్యత్తు గురించి బంగారు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఆలోచనలు ఉన్నతంగా ఉండి ఆచరణకు సంబంధించిన సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సిద్ధించక మానదని ఆయన స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఏం కావాలన్నది ఇప్పుడే నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

**మున్సిపల్ పాఠశాలల్లో 95 శాతం సాధిస్తే 5 వేలు**

"నేను కూడా మీలా మున్సిపల్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థినే. పేద విద్యార్థుల చదువుకు ఎన్ని ఆటంకాలు ఎదురవుతాయన్నది నాకు స్వీయ అనుభవం." అందుకే పేద విద్యార్థులకు నాకు చేతనైనంతలో ఎంతో కొంత ప్రయోజనం చేకూర్చుదామన్న సదుద్దేశంతో స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. తద్వారా చదువుకు సంబంధించి విద్యార్థులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. మేము అందిస్తున్న ఈ చిరు సహకారాన్ని సద్వినియోగం చేసుకుని పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. గుంటూరు నగరంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మరో శుభవార్త చెప్పారు. రానున్న పరీక్షల్లో 95శాతం ఫలితాన్ని సాధించిన ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి 5వేల రూపాయల చొప్పున అందజేస్తామని ఆయన రివార్డు ప్రకటించారు. తద్వారా పదవ తరగతి విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా లేళ్ళ అప్పిరెడ్డి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, ప్రతినిధులు డాక్టర్ పోలే ముత్యం, కంజుల సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పాపతోటి అంబేద్కర్, బూసి రాజలత, గురవయ్య, అచ్చాల వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, నూనె ఉమామహేశ్వరరెడ్డి, షేక్ రబ్బానీ, కౌండిన్య, సురసాని వెంకటరెడ్డి, అరుణ, రమణారెడ్డి, రమాదేవి, గంగాధరరెడ్డి, ప్రసాద్, ధనుంజయ్ రెడ్డి, భాగ్యారావు, సంజీవరెడ్డి, సుబ్బరాజు, పుల్లారెడ్డి, నవీన్, శ్రీను, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు పోస్ట్ మ్యాన్ పై త్వరలో విచారణ

**నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన**

**భొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన పోస్ట్ మ్యాన్ పై పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు శనివారం అతనిపై విచారణకు ఆదేశించారు త్వరలో శాఖపరమైన విచారణ జరగనుంది. ఇతని పనితీరు, ఉద్యోగంలో తీవ్ర నిర్లక్ష్యంపై ". వామ్మో.. ఈ పోస్ట్ మాన్ మాకొద్దు ". శీర్షికతో ".నేటి దినపత్రిక సూర్య " లో శనివారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.. గతంలో కూడా ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే పోస్టల్ ఉన్నతాధికారులకు పోస్ట్. మ్యాన్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులకు కూడా అందాయి. ఇప్పటికీ వెల్లటూరు గ్రామస్తులు పోస్ట్ మ్యాన్ పై విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

### పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించిన

# 1997 ఆర్‌విఎస్‌సివిఎస్ పూర్వ విద్యార్థులు





**చిలకలూరిపేట , మేజర్ న్యూస్ :** ఆర్ వి యస్ సి వి యస్ హైస్కూల్ పదవ తరగతి 1997 వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సేవా సమితి ఆధ్వర్యం లో శనివారం చిలకలూరిపేట పట్టణంలో ఆర్ వి యస్ .సి. వి. యస్ హైస్కూల్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు అవసరమగు అన్ని సబ్జెక్ట్ లకు పరీక్ష మెటీరియల్ గైడ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ‌తూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థాయిలో వున్నారని, వారు ఎంత ఎదిగినా,చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి ఇక్కడ చదువుతున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాన్ని అందిస్తున్నారనిఈ విద్యార్థులను అభినందించదగ్గ విషయమని తెలిపారు. స్కూల్ లో ఇప్పటి వరకు చదువుకున్న అన్ని బ్యాచ్ ల కన్నా 1996–97 విద్యార్థుల బ్యాచ్ చాలా ప్రత్యేకమైన బ్యాచ్ అని కొనియాడారు,కరోనా సమయం లో కూడా వీరు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేయటం చూస్తున్నామని, అందుకు గాను సేవాసమితి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్టణంలో శారద ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు అవసరమగు అన్ని సబ్జెక్ట్ లకు మెటీరియల్ గైడ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రత్న జ్యోతి మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న పిల్లలు అందరు పేద కుటుంబాలనుండి వచ్చిన వారేనని, భవిష్యత్ లో మీలో ఎవరు కూడా మీ జీవితంలో పేదరికం అనే పదం మీ దరికి రావాలంటే భయపడేలా ఎదగాలని,అలాంటి ఉన్నతమైనస్థాయికి మీరు చేరుకొని , ఎదుటి వారికి సహాయపడాలని కోరుకుం టున్నట్లు తెలిపారు.దాతలు ఇచ్చిన మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులతో ఉతీర్ణత సాధించి, పాఠశాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సేవా సమితి సభ్యులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు సమన్వయంతో పూర్తి చేయాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్

గుంటూరు నగరంలోని తారకరామ నగర్ మెయిన్ రోడ్ విస్తరణ పనులను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ తారకరామ నగర్, ఎస్వీఎన్ కాలనీ, పెద్ద పలకలూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత తారకరామ నగర్ విస్తరణ పనుల పురోగతిపై పట్టణ ప్రణాళిక అధికారులను, రోడ్ నిర్మాణ పనులపై ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ విస్తరణ పనులు వేగంగా జరగాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించుకోవాలన్నారు. విస్తరణ ప్రభావిత భవనాలకు చట్ట ప్రకారం నష్ట పరిహారం, స్థలాలకు టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఏసిపి ని ఆదేశించారు. అనంతరం పెద్ద పలకలూరులోని సత్య అపార్ట్మెంట్ ప్రాంతాన్ని పరిశీలించి, స్థానికులతో మాట్లాడి పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని, డ్రైనేజి సమస్య, వీధి దీపాల సమస్యలు పరిష్కారానికి జీఎంసి నుండి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. పెద్ద పలకలూరు చెరువుని పరిశీలించి, చెరువులో నీటి నిల్వకు, సదరు ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసి స్థానిక ప్రాంతాల్లోకి సరఫరా చేయడానికి, చెరువు చుట్టూ జంగిల్ క్లియర్ చేయాలని డిఈఈని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, ఏసిపి రెహ్మాన్, కార్పొరేటర్లు వి.శ్రీరాం ప్రసాద్, బి.స్మిత పద్మజ, టిపియస్, టిపిబిఓలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు






- 26 నుండి 29వ తేదీ వరకు మహోత్సవాలు
- సకల జనులకు... సకల సదుపాయాలు కన్వీనర్ రేవరెండ్ జె. శామ్యూల్ కిరణ్

పెదకాకాని మేజర్ న్యూస్ : దైవజనులు ఫాదర్. ఎం. దేవదాస్ అయ్యగారికి దేవుడు బయలుపరిచిన బైబిల్ మిషన్ 87వ మహోత్సవములకు భారీ ఏర్పాట్లు చేసినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రేవరెండ్ జె. శామ్యూల్ కిరణ్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, కేరళ, బీహార్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలే కాక ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు సింగపూర్, మలేషియా, అమెరికా, దుబాయ్ వంటి తదితర దేశాల నుండి భక్తులు, దేవుని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

**బైబిల్ మిషన్ మహోత్సవాల ముఖ్య ఉద్దేశం....**

ఏ మతమును గాని, ఏ మనిషిని గాని దూషింప రాదు, ద్వేషింపరాదు. తెలియని విషయాలు దేవుని అడిగి తెలుసుకోవాలి. అనే బైబిల్ మిషన్ మూల సిద్ధాంతం ప్రకారం సర్వలోకమంతటికి ప్రభు బోధనలు అందిస్తూ... ప్రజలందరినీ సన్మార్గంలో నడిపించుటయే మహోత్సవముల విధి. ఏసుప్రభువు చూపిన ప్రేమ, దయ, జాలి, త్యాగం క్షమాగుణం వంటి లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకునేందుకు మహోత్సవాల ప్రాంగణం దోహదపడనుంది. అంతేగాక క్రీస్తు ప్రభువు పావన రూప లావణ్యములను ప్రజలందరూ పొందుటలో మహోత్సవములు కీలక భూమిక పోషించునున్నాయి.

**మహోత్సవాల చరిత్ర ఇలా....**

దైవజనులు ఫాదర్ ఎం. దేవదాస్ అయ్యగారు జీవించి ఉన్న కాలంలో ప్రతి ఏడాది జనవరి 13, 14 తేదీలలో గుంటూరు బేతేలు గృహ ఆవరణలో సభలు జరిగేవి. 1961 వ సంవత్సరం నుండి కన్నా వారి తోటలోని క్రీస్తు దేవాలయ ఆవరణలో సభలు జరిగేవి. పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల రద్దీతో గుంటూరు పరిధిలో పలు ప్రాంతంలో మహోత్సవములు నిర్వహించేవారు. దాదాపు 1995 సంవత్సరము నుండి నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో దేవుని మహిమ కరముగా, ప్రజలందరికీ క్షేమకరముగా మహోత్సవములు నిరంతరా యంగా... విజయవంతముగా కొనసాగుతున్నాయి. క్రైస్తవ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంచేందుకు, క్రీస్తు ప్రేమ, శాంతి, కరుణ, క్షమాపణ తదితర గుణాలను వారిలో కలిగించేందుకు ఆయన విలువైన సేవలు అందిస్తున్నారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యూల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు , సెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. సజీవరావు, గవర్నింగ్ బాడీ సభ్యులు సారధ్యంలో వివిధ కమిటీల కృషితో ఈ ఏడాది ఆధ్యాత్మిక క్రైస్తవ ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

**భక్తుల విరాళాలతోనే....**

భక్తులు అందించే విరాళాలు, ధాన్యం, బియ్యం, వంట సరుకులు, కూరగాయలు తోనే మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యూల్ కిరణ్ వెల్లడించారు. ఎటువంటి విదేశీ సహాయం లేకుండా కేవలం భక్తుల సహాయ, సహకారాలతోనే మహోత్సవాలలో ఏర్పాట్లు గావించినట్లు చెప్పారు.

**సకల సదుపాయాలు...**

మహోత్సవాలలో పాల్గొనే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులకు చోటు లేకుండా సకల సదుపాయాలు కల్పించారు. నిత్య అన్న సంతర్పణంతో పాటు మంచినీటి సౌకర్యం, సాధారణ అవసరాలకు వినియోగించడానికి నీరుని ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యంలో భాగంగా రోజువారి అవసరతలను తీర్చుకునేందుకు ప్రత్యేకంగా సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తిస్థాయిలో పోలీస్ అధికారుల పర్యవేక్షణతో పాటు ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది, వాలంటరీలు భద్రత విధులు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడలి, సభ వేదికపై సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. సీసీ కెమెరాలు ఫుటేజ్ ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేశారు.

**ఆర్టీసీ, రైల్వే శాఖలవారు ప్రత్యేక రవాణా**

సదుపాయాలను కల్పించారు. వైద్యశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ వారు ఏర్పాట్లు చేపట్టారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు ఏర్పాటు చేపట్టారు. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు అన్ని శాఖలకు ప్రత్యేకంగా కమిటీలను నియమించారు.

## 76 ఏళ్ల రాజ్యాంగ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం : చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు భారత రాజ్యాంగంలో ఆమోదం పొంది, అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇకనైనా ఆ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం ఆసన్నమైందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాజ్యాంగ వజ్రోత్సవ సందర్భంలో అది పౌరులందరి చేతిపుస్తకంగా మార్చినప్పుడే అనుకున్న లక్ష్యసాధనకు బాటలు పడతాయని అన్నారు. అదే స్ఫూర్తితో రాజ్యాంగానికి అనుగుణంగా, ప్రజాస్వామ్యం, పౌరహక్కుల పరిరక్షణ కేంద్రంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతోందన్నారాయన. శనివారం ఈ మేరకు విదుద ల చేసిన పత్రికాప్రకటనలో వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. అంబేద్కర్ రాసిన ఆ రాజ్యాంగం ఉండబట్టే నియంతలు, అరాచకశక్తులకు ఎదురొడ్డి ప్రజాస్వామ్యం మనగలుగుతోందన్నారు. గడిచిన అయిదేళ్ల రాష్ట్రంలో పరిస్థితులు కూడా అందుకు నిదర్శనంగా తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించి, అందరూ సమానంగా జీవించాలని కోరుకుంటూ ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుందామని పిలుపునిచ్చారు.

## వినుకొండ తహశీల్దార్ సురేష్ నాయక్‌కు ఉత్తమప్రతిభ ఏఈఆర్ఓ పురస్కారం




వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతుల ఘనంగా సత్కరించి మెమొంటోతో ప్రదానం చేశారు. తాహసిల్దార్ కు ప్రముఖులు తోటి తాసిల్దార్లు సహ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు15వ జాతీయ ఓటర్ల దినోత్సవం" సందర్భముగా శనివారం విజయవాడ నందు ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (AERO)గా పల్నాడు జిల్లా వినుకొండ మండలంగా గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా పురస్కార సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ రెవిన్యూ సిబ్బంది అయనకు అభినందనలు తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోండి : తోట వీరాంజనేయులు.



వెల్దుర్తి మేజర్ న్యూస్ : వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెల్దుర్తి వెటర్నరీ డాక్టర్ ఎం సరిత గుండ్లపాడు గ్రామంలోని పశు వులను, వాటి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు మాట్లాడుతూ రైతులకు పంటలు పండించేందుకు సహాయపడే పాడి పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని, అదేవిధంగా ప్రతి రోజు గేదెలు, ఆవుల ద్వారా లభించే పాలు, పెరుగు, వెన్న, నెయ్యి వంటి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు లభిస్తున్నాయని అన్నారు. వీటితోపాటు ఎద్దులు ద్వారా వ్యవసాయ పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని., మన జీవితాం లో అవి కూడా భాగమేనని వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను రైతుల వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం గుండ్లపాడు గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**వినుకొండ మేజర్ న్యూస్ :** పాడి పశువులు ఉన్న రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ బి సరోజా దేవి తెలిపారు. వినుకొండ మండలం నరగాయపాలెం గ్రామంలో శనివారం నాడు పశు ఆరోగ్య శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 50 గేదేలకు గర్భకోశం,చూడి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.200 పాడి పశువులకు నట్టల నివారణ మందులను మరియు గొర్రెల, మేకల పెంపకం దారులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 1962 అంబులెన్స్ డాక్టర్ ఎం మనోజ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి వెలుగు ఓటు

**పెదకాకాని,మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును పొందాలని కవి, సామాజికవేత్త తాతినేని తులసి మోహన్ శనివారం నాడొక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువైనది ఓటు అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తాను ఓటు హక్కు ఓటు విలువపై అనేక కవితలు, నినాదాలు రాసి మేధావులు, ప్రముఖుల ప్రశంసలు ఎన్నో పొందానన్నారు. ఓటరు చైతన్యవంతంగా ఉండి ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ఈ సువిశాల భారతదేశంలో ప్రజాస్వామ్యం దేదీప్యమానంగా వెలుగుతుందన్నారు.

## నాయి బ్రాహ్మణ ప్రమాణ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాశాలలో ఈనెల 28 జరిగే ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి అధిక సంఖ్యలో విచ్చేయాలని మండల టిడిపి నాయి బ్రాహ్మణ సంఘం శనివారం తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు శివ శేషయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున రావు, బాజీరావు, కాకాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాంసం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం:మున్సిపల్ కమిషనర్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము గణతంత్ర దినోత్సవము సందర్భముగా తేది.26.01.2025న అనగా ఆదివారము వినుకొండ పురపాలక సంఘం నందు జంతువధ, మాంస విక్రయము నిషేదించడమైనది. కావున మాంసము వ్యాపారస్థులు, చికెన్ స్టాల్స్ వారు, చేపల వ్యాపారస్థులు మరియు హెూటల్స్, రెస్టారెంట్స్ వారు తేది 26.01.20255 న ఆదివారము మాంసాహారము విక్రయము నిలిపివేయవలసినదిగా తెలియజేయాడమైనది. ఇందుకు భిన్నముగా వ్యవహరించు వారి పై చట్టరిత్యా తగు చర్యలు తీసుకోనబడునని వినుకొండ పురపాలక సంఘం కమీషనర్ తెలిపారు.

## ఇన్చార్జి ఏజీపీగా ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో ఇన్చార్జి ఏజీపీగా ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు, ప్రముఖులు జ్ఞానేశ్వర రావును అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోలదే కీలక బాధ్యత





### జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా

**గుంటూరు మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు అలుపెరగని కృషి చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పని చేయని వారి పట్ల చర్యలు తీసుకుంటామని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా హెచ్చరించారు జిల్లా పరిషత్ హాల్లో శనివారం జరిగిన ఎంపీడీవోల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సమావేశానికి జడ్పి సీఈఓఎన్ జ్యోతిబసు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ విషయంలో ఉల్లంఘనలు జరుగుతున్నాయని అటువంటి వాటిపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు అదేవిధంగా జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని చెప్పారు ఎవరైనా అన్యాక్రాంతానికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఎన్ని ఒత్తిడిలు వచ్చిన కాపాడుతున్నామన్నారు జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణకు ఒక కమిటీ ఏర్పాటు చేశామని ఆ కమిటీలో ఎంపీడీవోలు ఎమ్మార్వోలు జడ్పీటీసీలు సభ్య లుగా ఉన్నారని చెప్పారు జిల్లా కమిటీలో సీఈఓ కన్వీనర్ డివిజన్లో ఆర్డీవోలు జడ్పిటిసిలు తన అధ్యక్షతన సభ్యులు ఉన్నారని తెలిపారు దీని గురించి మండల స్థాయి కమిటీ సమావేశంలో ఎంతమంది సమావేశాలు నిర్వహించారో తెలపాలని కోరారు ఒక మండలంలో కొన్ని అవకతవకలు జరిగినట్టు తన దృష్టికి వచ్చాయని అటువంటి వాటిని ఉపేక్షించబోమని తెలిపారు గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు కీలక పాత్ర పోషించాలని వారే అన్ని చూసుకోవాలని తెలిపారు జిల్లా పరిషత్ ఆస్తులు వ్యవసాయ వాణిజ్య భూములు గెస్ట్ హౌస్లు షాపింగ్ కాంప్లెక్స్ పడవ రేవుల వేలం సకాలంలో నిర్వహించి ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు ఈ విషయంలో ఎంత బకాయిలు రావలసి ఉందో దానిపై ఎంపీడీవోలు బాధ్యత తీసుకోవాలని వనరులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు సమావేశంలో మూడు జిల్లాల ఎంపీడీవోలు డిప్యూటీ సీఈవో సిహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలి

**శావల్యాపురం మేజర్ న్యూస్ :** సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు క్రమం తప్పకుండా రావాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎఫ్ డి పి ప్రోగ్రాం ఆఫీసర్ హనుమకుమార్ హెచ్చరించారు. మండలంలోని స్థానిక పారామిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పీహెచ్సీ పరిసరాలు, రికార్డులు, ఓపీలు, ల్యాబ్ పరీక్షలు, ల్యాబ్ పరికరాలను, మందుల నిల్వలను పరిశీలించారు. ఎమ్ఎల్ హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు గ్రామాల్లో క్రమం తప్పకుండా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారి మాన్యం రాధాకృష్ణ, సూపర్వైజర్ ఏడుకొండలు, ల్యాబ్ టెక్నీషియన్లు సీతారామయ్య, సతీష్, ఫార్మసిస్ట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభచూపిన వేల్పూరు జడ్పీ విద్యార్థులు



**శావల్యాపురం మేజర్ న్యూస్ :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట భువనచంద్ర టౌన్ హల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వేల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రధానోపాధ్యాయుడు షేక్ మాబూ సుభాని తెలిపారు. ఈసందర్భంగా ఆయన.మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాదాన్యతపై ప్రదర్శించిన లఘు నాటికకు మొదటి స్థానం, అలాగే పాటల పోటీలలో రెండవ స్థానం సాదించి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులమీదుగా బహుమతులను అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను, గై టీచర్ శ్రీనివాసరావును హెచ్ఎం మాబూ సుభాని, పిఎంసి చైర్మన్ దన్నవరపు శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సంద్రపాటి చలపతిరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకంపై నిర్ణయం వెల్లడించండి!

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నేత జీ.వీ.వీ.ప్రసాద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విధుల నుంచి తొలగించిన ప్రజారోగ్య ప్రత్యక్ష సేవకులైన ఆరోగ్యసహాయకులను పునర్నియామకం చేసే విషయంలో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 రిపబ్లిక్ డే నాడైనా ప్రభుత్వం ఓ సముచిత నిర్ణయాన్ని వెల్లడించాలని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. శనివారం సాయంత్రం ప్రసాద్ పత్రికల వారితో మాట్లాడుతూ, నియామక ప్రక్రియలో సరైన విధానం పాటించలేదనే ఆరోగ్యసహాయకుల తొలగింపుకు దారి తీసిన వ్యవహారంలో తెలంగాణ ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తుదితీర్పును రాజ్యాంగ బద్ధంగా రూల్ పొజిషన్ లోనే మెరిట్ ఆఫ్ ఆర్డర్ చేసి, తీర్పు అమలు దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో కీలకమైన ఆరోగ్యసహాయకుల పునర్నియామకం అంశంలో ప్రభుత్వం, అధికారులు స్పందించడమే కాకుండా మెరిట్ విధానంపై స్పష్టతనిస్తూ సర్వోన్నత న్యాయస్థానానికి సవివర నివేదిక సమర్పించి తగుచర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కాగా,



రాష్ట్రంలో ఆరోగ్యసహాయకులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడి రెండు నెలలు అవుతోందన్నారు. దీంతో వారిపై ఆధారపడిన కుటుంబాలు పరిస్థితి తీవ్ర ఆందోళనతో అల్లాడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాభై ఏళ్ళు వయస్సు పైబడి, ఏళ్ల తరబడి ఇదే ఉద్యోగాన్ని నమ్ముకుని వున్నా బాధితులకు అండగా ప్రభుత్వం బాసటగా నిలిచి న్యాయం చేయాలన్నారు. ఈ సమస్య పై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు దాదాపు అందరు మంత్రులను, అధికార తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులను ఎందరినో స్వయంగా కలిసి తమకు జరిగిన అన్యాయం చెప్పుకోవడం జరిగిందని ప్రసాద్ వివరించారు. న్యాయబద్ధంగా మెరిట్ ఆఫ్ ఆర్డర్ తో తిరిగి ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం కదిలి తక్షణ న్యాయం చేయాలని తద్వారా దిక్కులేని పరిస్థితుల్లో వున్నా వారికి ఆశ్రయం కల్పించాలని ఆయన ప్రాధేయపడ్డారు.

# సమర్ధ నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం : డాక్టర్ సమరం




**గుంటూరు మేజర్ న్యూస్ :** భవ్యమైన, దివ్యమైన భారత నిర్మాణంలో సమర్థవంతమైన నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకమని ,యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయ అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాఎం జి. సమరం అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిఐటి కళాశాల, జనచైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన వివిఐటి ఆడిటోరియంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ సభకు డాఎంజి. సమరం ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించగా, వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త డాఎం జి. సమరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లే యజమానులని పాలకులు సేవకులుగా మాత్రమే పనిచేయాల న్నారు. బ్రిటిష్ పాలన అవశేషాలు ఇంకా దేశంలో మిగిలి ఉన్నాయని అవి తొలగి పోవాలంటే అవగాహనతో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సామాజిక బాధ్యతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని సూచించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఓటు ప్రజలకు ఆయుధమని ప్రభుత్వాల మార్పుకు ఒక సాధనం అన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా పార్టీల లక్ష్యాలు, ఆశయాలు, అభ్యర్థుల త్యాగాలు కృషిని గమనించి ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రజాస్వామ్యం పరిరక్షించాలంటే ఎన్నికల వ్యయం గణనీయంగా తగ్గాలని కోరారు. ప్రపంచంలో అత్యధిక ఎన్నికల వ్యయం గల దేశంగా భారతదేశం మారుతుందని దీనివలన ఎన్నికలు కుబేరుల మధ్య పోటీగా మారిందన్నారు. 1951 లో 17 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని నేడు 100 కోట్లకు ఓటర్లు చేరినారన్నారు. ఓటు వేయడం ప్రాథమిక హక్కుగా, బాధ్యతగా ప్రతి ఓటరు భావించాలన్నారు. ప్రపంచంలో 112 దేశాలు ప్రజాస్వామిక దేశాలుగా ఉండగా మిగిలిన 80 దేశాలు రాజరిక, నిరంకుశత్వ దేశాలుగా కొనసాగుతున్నాయన్నారు. 1952లో లోక్ సభ, రాజ్యసభలు 155 రోజులు పనిచేయగా నేడు 50 రోజులకే పరిమితమైనాయని, శాసనసభలు సగటున 1952లో వంద రోజులకు పైగా పనిచేస్తుంటే నేడు 20 రోజులలోపే పనిచేస్తున్నాయన్నారు. సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆర్థిక, రాజకీయ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలలో డబ్బు, మద్యం పాత్ర లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సామాజిక అంశాలపై విద్యార్థులను చైతన్య పరుస్తూ రంగం రాజేష్ బృందం ప్రదర్శించిన గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డాఎం వై. మల్లికార్జున రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ అధికారి డాఎం ఐ. ఎల్. జె. భక్తా సింగ్ , విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం : తహశీల్దార్ క్షమారాణి




**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించామని, ఓటును డబ్బుకు మద్యానికి అమ్ముకో రాదని ఓటు అనేది వజ్రాయుధమని మండల తహసిల్దార్ ఎం.క్షమారాణి అన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మాచవరంలో బి ఎల్ వో లు, పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరం ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకొని ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని తాసిల్దార్ క్షమారాణి సూచించారు సమాజంలో ప్రస్తుత రాజకీయాల్లో ఓటు అనే ఆయుధంతోనే పెను మార్పులు తీసుకొచ్చారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు వీఆర్వోలు ఆర్ ఐ సర్వే వీఆర్ఏలు అంగన్వాడీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు తాసిల్దార్ క్షమారాణి సర్టిఫికెట్లు అందజేశారు

## మాచర్ల రూరల్ ఎస్ఐగా రవిబాబు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మాచర్ల రూరల్ ఎస్ఐగా పోపూరి రవిబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ఎవరైనా గంజాయి, సారాయి, జూదం లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మున్సిపల్ ఆఫీస్‌లో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల అధికారి ఆదేశాను సారం పిడుగురాళ్ల పట్టణం లో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు పొందాలని ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ నుండి ఎల్ ఐ సి కృష్ణారావు బజార్ నుండి రైల్వే స్టేషన్ వరకు మరియు గాంధీనగర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీస్ నుండి మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది బూతు లెవెల్ ఆఫీసర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ తండా వేమవరం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం సింగరాయపాలెం తండా వేమవరం గ్రామాల్లో శనివారం పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించినట్లు మాచవరం మొర్జంపాడు పశువైద్యాధికారులు డాక్టర్లు కె వెంకటేశ్వరరావు, వి .రాము తెలిపారు వేమవరంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో 12 గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు 290 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు సాధారణ పరీక్షలు కూడా నిర్వహించామని వైద్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు అలాగే సింగరాయపాలెం తండ గ్రామంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో 11 గేదెలకు గర్భ నిదారణ పరీక్షలు 57 దూడలకు మేకలకు నట్టల నివారణ మందులతో పాటు సాధారణ పరీక్షలు కూడా నిర్వహించామన్నారు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బస్సు ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన వస్తుందని డాక్టర్లు తెలిపారు ఆయా గ్రామాల్లో నిర్వహించే ఈ ఆరోగ్య శిబిరాలను అందరూ వినియోగించుకోవాలని డాక్టర్లు సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొలగాని శివ ఆయా గ్రామాల నాయకులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా15వ జాతీయ ఓటర్ల దినోత్సవం



దుర్గి, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, దుర్గి మండలం కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్బంగా మండల తహసీల్దార్ ఫణింద్ర కుమార్ ఓటు మన జన్మ హక్కు అనే నినాదంతో ఈ కార్యక్రమాని నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. నూతన ఓటు హక్కు కొరకు బి ఎల్ ఓ లను కలిసి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు మన ప్రాథమిక హక్కు, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటును నోటుకు అమ్ముకోవద్దని సూచించారు. ఇది మన ఐదేండ్ల భవిష్యత్ కు పవిత్రమైన ఆయుధం అని అన్నారు. ఈ కార్యక్రమని తహసీల్దార్ కార్యాలయం నుండి ఎస్.బి.ఐ బ్యాంకు వరకు సిబ్బంది తో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మరియు సచివాలయం సిబ్బందీలు పాల్గొన్నారు.

## గృహాల మధ్య చికెన్ షాపులను తొలగించాలని బాజీ నిరసన వ్యక్తం చేశారు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు పాతూరు కి వెళ్లే దారిలో చికెన్ షాపులు ఉండటం వలన దుర్వాసనకి తట్టుకోలేకఈ సమస్యను పరిష్కరించాలి అంటూ బాజీ తన ఇంటి ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్య చికెన్ షాపులు ఉండటం వలన భోజనం సమయాల్లో మరియు ప్రధాన రహదారిపై వెళుతున్న ప్రజలకు ఈ షాపులు వల్ల దుర్వాసనకి సంబంధిత వ్యాధులతో బాధపడాల్సి వస్తుంది అని సంబంధిత అధికారులు స్పందించి ఇళ్ళ పక్కన చుట్టుపక్కల షాపుల యజమానులపైతగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా చికెన్ షాప్ ల వద్ద వ్యర్థ పదార్థాలు తీసుకెళ్లే వాహనాలు దారులు రంముల పైన ఎటువంటి పట్టాలు వేయకుండా తీసుకెళ్తుంటే ప్రధాన రహదారిపై కుళ్ళిపోయిన దురవాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అలాంటి వాహందారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మార్వో దుర్గేశ్వరరావు




**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండల హెడ్ క్వార్టర్ లోని ఎమ్మార్వో ఆఫీస్ లో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ దుర్గేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నుండి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఎమ్మార్వో మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు, అదేవిధంగా వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ఉత్తమ అవార్డు సర్టిఫికెట్లు తాసిల్దార్ దుర్గేశ్వరరావు విద్యార్థులకు అందజేశారు, తదుపరి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మద్యం, మాంసం అమ్మకాలు బంద్ : ఎస్సై సతీష్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో నేడు ఆదివారం రిపబ్లిక్ డే గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మద్యం దుకాణాలు పూర్తిస్థాయిలో బందు చేయాలని అలాగే గ్రామాల్లో చికెన్ అమ్మకాలు కూడా నిలిపివేయాలని మాచవరం ఎస్సై కే సతీష్ సూచించారు . గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలు జరపరాదని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్య తీసుకుంటామని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు. మాచవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచవరం మండలం మాచవరం గ్రామంలో ఇటీవల అట్ల వెంకటేష్(33) అనే వ్యక్తి కనిపించకుండా పోయాడని వెంకటేష్ తండ్రి నరసింహారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అయితే శనివారం మాచవరం నుండి పిన్నెల్లి వెళ్లే రహదారిలో వద్ద దిగుడు బావిలో శవమై కనిపించాడు ఉదయం నీటి కోసం వెళ్లిన కూలి పనులు చేసుకునేవారు ఈ మృత దేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంకటేష్ బంధువులు మృతదేహాన్ని చూసి ఈ మృతదేహం వెంకటేష్ గా గుర్తించారు ఈ సంఘటనపై మాచవరం ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ వెంకటేష్ బహిర్ భూమికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు దిగుడు బావిలో పడి ఉంటాడని తల్లి కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు వెంకటేష్ మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

# కక్షిదారులకు తక్కువ ఖర్చుతో
# సత్వరమే న్యాయం చేయాలి

## రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్. జస్టిస్ రవినాథ్ తిల్హరి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




న్యాయవాదులు మధ్యవర్తిత్వ పద్ధతులపై మెలకువలు పెంపొందించుకోవడం ద్వారా కక్షిదారులకు తక్కువ ఖర్చుతో సత్వర న్యాయాన్ని అందించవచ్చని ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టీస్ రవినాధ్ తిల్హారి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలోని జింకానా ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన కోసం న్యాయవాదులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టీస్ రవినాధ్ తిల్హారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టీస్ రవినాధ్ తిల్హారి మాట్లాడుతూ పెరిగిపోతున్న కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఒక మంచి అవకాశం అని తెలిపారు. మధ్యవర్తిత్వంలో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని ఆయిన వివరించారు. తదనంతరం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటీ చైర్మన్ జస్టిస్ రావు రఘునందన్ రావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం కోసం ఇటీవల చట్టాలలో అనేక సవరణలు చేశారని, మధ్యవర్తిత్వం చట్టాన్ని తీసుకు వచ్చారవి తెలిపారు. అంతే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం ఆన్లైన్ ద్వారా కూడా మధ్యవర్తిత్వం నిర్వహించే వెసులుబాటు వుందని, దీనిద్వారా సత్వర న్యాయం అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో, జిల్లా కోర్టులలో పెండింగ్ కేసులు సంఖ్య తగ్గుముఖం పట్టాలంటే న్యాయవాదులు మధ్యవర్తులుగా ఉంటూ కేసులను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యిమంది న్యాయవాదులు మాత్రమే మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారనికి శిక్షణ పోందారని, ఈ సంఖ్య కనీసం 40 వేలకు చేరితేనే పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నలుగురు న్యాయవాదులలో ఓకరు మధ్యవర్తులుగా శిక్షణ పోందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి యం బబితా మాట్లాడుతూ మధ్యవర్తిత్వంపై ఇటీవల వస్తున్న మార్పులపైన , కొత్తగా చేసిన చట్టాలపైన అవగాహన కలిగించడం కోసం ఈ రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఇప్పటివరకు అన్ని బార్ అసోసియేషన్లలోను, మండలస్థాయి, జిల్లా స్థాయి, హైకోర్టు స్థాయిలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ , ఆత్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ - ఇన్-చీఫ్ గారైన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సూచనల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై వీ ఎస్ బీ జీ. పార్థ సారథి , ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటి కార్యదర్శి జి. మాలతి, ఆధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉపకార్యదర్శి డాక్టర్ హెచ్ అమరరంగేశ్వర రావు , గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ లీలావతి, సీనియర్ ట్రైనర్స్ రత్నతార, అరుణాచలం , ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిదంబరం, రాష్ట్రంలోని అన్నిన్యాయ స్థానాల నుండి వచ్చిన న్యాయివాదులు, గుంటూరు నుండి న్యాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.


# సైక్లింగ్ క్రీడాకారిణికి ఎమ్మెల్యే నసీర్ అభినందనలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు నగరానికి చెందిన షేక్ అఫ్రాతున్నీసా రాష్ట్రం తరఫున జాతీయ సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారిణి శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ క్రీడాకారిణి షేక్ అఫ్రాతున్నీసాకు అభినందలు తెలిపి మాట్లాడారు. ఉత్తరాంఖ్ రాష్ట్రంలో ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న జాతీయ సైక్లింగ్ పోటీలకు అఫ్రాతున్నీసా ఎంపిక కావడం గుంటూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు. క్రీడా పోటీల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో క్రీడలకు, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని చెప్పారు. గుంటూరు నగరంలోనూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మైదానాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ క్రీడల కోటాను పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని తెలిపారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
రాజ్‌కుమార్ – పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ సెల్ : 9160218268
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.